గంఠము నొక్కి వేయుటచే నిషద్వారళితమై యున్న వాని నోట గుడ్డలు క్రుక్కి కరీము వెంటనే కాలుసేతులు బంధించివేసెను. ఇదంతయుఁ దొంగితొంగి చూచుచు నిశాజము చెంతఁ గూర్చుండియున్న తక్కిన విద్రోహులు చాల నానందముతో నచ్చటికి వచ్చి ఖానుకరీముల నెంతయు మెచ్చుకొనిరి. పిదప "వీనినిఁ గొనిపోయి మొదట బంధింపఁబడిన వారిచెంతఁ బడవేసి చాల జాగ్రత్తగ నుండుఁ" డని ఖానుకరీముల కాజ్ఞాపించి తక్కిన వారిని వెంటఁబెట్టుకొని నాయకుఁ డటనుండి కదలెను.

ఈస్థలమున కుత్తరమున సాంద్రముగఁ బెరిగియున్న పూలచెట్లచాటున భట్టాచార్యుని వాసగృహముండెను. అది ప్రాక్పశ్చిమాయతమును, దక్షిణోత్తరమునగు రెండు వెను ఒగ్గలు కలిపి కట్టఁబడిన సువిశాల మగు సుందరమందిరము. ఇప్పుడాగృహమున నొకమూలదెస నున్న యొక గది వివృత మార్గమునవచ్చి దీపపుఁగాంతి కుసుమలతాతరుగుల్మముల క్రొంబసిమి నిగ్గులను జెంగలింపఁజేయుచుండెను; గాని తక్కిన గదు లన్నియుఁ గవాటపిహితములై యుండెను. దీపముగలయాగది గూడ నిశ్శబ్దముగనుండెను. భట్టాచార్యుఁ డింకను ద్వారమున కెదురుగ, నా స్వచ్ఛ దీపికా నికటమునఁగూర్చుండి గీతాభాష్యమును జూచుకొనుచుండెను. అప్పుడు యవనులెల్లరను జాటున నిలువఁబెట్టి

భుజంగరాయఁడు మిమ్ము మఱింత లోఁకువ సేయుననియు భావింపవలదు. దీనిని గుఱించిన భుజంగరాయని నిషేధము నహేతుకముగ నే యున్నది! ఇప్పుడు మేముచెప్పనవిగూడ నవియే కారణములు. కావున నీ పంౘ్రెండు దినములు నెట్లయిన గడచిపోనిండు. తరువాత మీ శక్తి సామర్థ్యములను బ్రకాశము సేయువచ్చును. అంతవఱకును మేము ప్రయత్నించెదము. ఈమధ్యకాలమునందే భుజంగరాయఁడు పట్టుబడినచో సదృష్టవంతులమే. లేకున్నఁ బిదప నెల్లరకు నీప్రయత్నము తప్పనిదే యగును"

ప్రసాదరాయఁడు దీనికిఁ బరిహారోక్తులను జెప్పి తన ప్రయత్నము నెట్లో కొనసాగింపఁబ్రయత్నించె; గాని రాజందుల కంగీకరింపలేదు. ప్రసాదరాయఁ డిక మర్యాదగాదని యాప్రయత్నమును విరమించెను. ఆతని ననుసరించు మహేంద్రుఁడు నూరకుండెను. నాకేల యభ్యంతరమని కుమారస్వామి యానిషేధమునుండి తప్పించుకొనఁ జూచెను; గాని లాభము లేకపోయెను.

ఆ పంౘ్రెండు దినములును గడచిపోయెను. భట్టాచార్యుని యుత్తరక్రియలు ముగిసెను. భట్టాచార్యుని యాత్మకు శాంతి గలుగుటకై తత్సమయమునఁ బ్రసాదరాయఁడు సమస్తదానములను జాల గొప్పగఁ జేసెను.

యని యాశ్చర్యపడి, భీమారెడ్డిని, ఏఁబదిమంది రౌతులను వెంటఁబెట్టుకొని యువరాజునకు సాహాయ్యముఁ జేయుటకును, దురంతకులను బంధించుటకును మిగుల వేగముగఁ బోయెను. దురంతకు లిటుదిరిగి పులిబూరు మీఁదికి రావచ్చునని తలంచి మహేంద్రుని, మాధవశర్మను, రౌతులను హెచ్చరించిపోయెను. కుమారస్వామి ప్రసాదరావునింటఁ గలిసికొనునప్పటి కింకను నాలుగు గడియలు ప్రొద్దుండెను. రామవర గ్రామమధ్యమునుండి పోవుచుఁ గుమారస్వామి యచ్చటి సేనాధిపతినిఁ బిలిపించి "నేఁటిరాత్రి మిగులజాగరూకతతో నుండవలెను. లేకున్న మీప్రాణములు నిలువ" వని చెప్పిపోయెను.

సాయంకాలము సైనికదళముఁగూడ నాచిట్టడవిలోఁ దిరుగవలసివచ్చునేమోయని యేడెనమండుగురు రౌతులు కాగడాలుగొనిపోయిరి. క్రొత్తగా సైనికశిక్షణము బడయుచున్న యొకబ్రాహ్మణ యువకుఁడు "నేఁడు భుజంగరాయఁడు దొరకిపోవును. వానిని నాచేతులతోఁ బెడరెక్కలు విరిచికట్టెదను." అని జనపనారపగ్గమును గొనిపోయెను. అదిచూచి కుమారస్వామి నవ్వెను. భీమారెడ్డి "జాగ్రత్త మంచిదని" మెచ్చుకొనియెను. భీమారెడ్డి క్రింది సైనికోద్యోగి యొకఁడు "నేఁటిరాత్రి భుజంగరాయఁడు దొరికిపోవుననియే నిశ్చయమా?"

పోవుచున్నాను. జంటరవికల సావిత్రమ్మా, ఉఱుకు చున్నాను. మేలిముసుఁగుల నీలమ్మా, దుముకు చున్నాను. చంద్రవంకల సరమ్మా, మొగురుచున్నాను. అడ్డబాసల దొడ్డమ్మా, ముక్కు చిటికినది. చిఱుగజ్జెల చంద్రమ్మా, కాలువిఱిగినది. ఉంగరాల బంగారమ్మా, చేతులువిరిగినవి. కొప్పుగొలుసుల అప్పలమ్మా, తల చిటికినది " యని యీ తీఱునఁ బెద్దదండకము జదివెను.

కొమ్మదాసరి తొలుత స్త్రీలనువర్ణింపఁదొడఁగినపుడు రచ్చసావడిమీఁదివారు "వీడందఱ గుట్టును బైటఁబెట్టు చున్నాఁడు. ఎంత వింత " యని యబ్బురపడి దండకము ప్రారంభించిన వెంటనే కడుపులుబ్బ నవ్వలేకపోయిరి. వాని కండ్లఁబడినయిల్లాండ్రలో ననేకలును, వాని గొడవ వినినవారును, జేటలలో యథాశక్తిగ బియ్యము పోసికొని బయలుదేఱి రాఁదొడఁగిరి; గాని సావడిమీఁదఁ బెద్దపెద్ద లందఱు నుండుటచే సిగ్గుపడి పిల్లవాండ్రచేఁ బంపఁజొచ్చిరి. కొందఱింటికిఁబోయి తెచ్చియు, దగ్గఱ వారివద్ద బదులుపుచ్చుకొనియు సావడిమీఁదివా రందఱు గూడ నొక్కొక్క కానిచొప్పున యిల్లాయచే దాసరి కండువాలో వేయించిరి. నడుమనడుమ వారు "దాసరి పుణ్యము పుచ్చినది. పదిదినములవఱకును వాఁడిఁకఁ గష్టపడ నక్కఱలేదు " అని యనుకొనిరి.

అయ్యన్నదమ్ములు మఱలవగచి "మేము కేవలః దైవోపహతులము. లేకున్న భట్టాచార్యులవారు మీరు నొక్కుమాఱుగ రాముచంద్రపురసంస్థానము నం కారకూపమునం ద్రోసిపోవుట తటస్థింపదు. ఇంక మా దిక్కెవ్వరు? పరమానందముతో మమ్ముం దట్టు "సెబాసు మిత్రులారా!" యని మీరు మెచ్చుకొన కవకాశము లేనపుడు మాకుం జరుగబోవు సమ్మానః పూర్ణానందకారణ మెట్లు కాంగలదు? మాశ్రమ మీరానందించిన జాలు ననుకొంటిమి. మేము దేః ముఖ్యముగాం గోరుకొంటిమో యది సంపూర్తిగలభిం టకే వీలులేనపుం డింక మాకుం బ్రశంసయేల!" య చెప్పిరి. మహేశ్వరుఁడు ప్రత్యేకముగ నిట్లు చెప్పెః "రసికప్రభూ, నాకవిత్వమునకు జీవముపోసి, బైటకు దెచ్చి, దానికి విలువగలిగించినవారు మీరు. నేను ప్రాః భించిన గ్రంథము పూర్తిగాక పూర్వమే మీరు స్వర్గః నకుంబోవుట నాదురదృష్టముకంటె వేఱేమున్నది." ఇః చెప్పునపుడు మహేశ్వరుని కవితాధార యవర్గళమునః కుదాహరణముగ నాతని కన్నులనుండి బాష్పధ యవ్యాహతముగ దొరలెను.

# 35

రాణిమున్నగు వారి హృదయములు మఱల నాలో నాధీనములు కాకపూర్వమే ప్రసాదరాయఁడు రాధదేః

